బుధవారం WEDNESDAY
7.2.2024
కరీంనగర్ KARIMNAGAR
సంపుటి (Volume): 13
సంచిక (Issue): 223
వెల (Price) రూ.6.50

మన రాష్ట్రం మన పత్రిక
# నమస్తే తెలంగాణ
NAMASTE TELANGANA

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD
www.ntnews.com /ntdailyonline

పేజీలు: 14+ 8 పేజీల
నిపుణ ప్రత్యేక అనుబంధం
Pages: 14 + 8 Pages
NIPUNA supplement


బుధవారం, సూర్యోదయం: 6-46, సూర్యాస్తమయం: 6-14. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం హేమంత రుతువు పుష్య మాసం కృష్ణ పక్షం తిథి: ద్వాదశి పగలు 2-03 వరకు. నక్షత్రం: మూల ఉదయం 6-26 వరకు, తదుపరి పూర్వాషాఢ తెల్లవారు జామున 4-37 వరకు. వర్జ్యం: పగలు 2-20 నుంచి సాయంత్రం 4-48 వరకు. రాహుకాలం: పగలు 12-30 నుంచి పగలు 1-55 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-07 నుంచి పగలు 12-53 వరకు. అమృతకాలం: రాత్రి 12-11 నుంచి రాత్రి 1-39 వరకు.



*శాసనసభలో ఇప్పుడు బీఆర్‌ఎస్‌కు 39 మంది ఎమ్మెల్యేలున్నారు. 39 మంది అంటే ఆషామాషీ నంబర్ కాదు. ప్రభుత్వం మెడలు వంచే వరకు మన ఎమ్మెల్యేలు సభలో కొట్లాడుతరు. సభ బయట ప్రజల్లో ఉండి నాయకులు కొట్లాడుతరు. ఆరునూరైనా నల్లగొండలో సభ పెట్టి తీరుతం. బీఆర్‌ఎస్ కార్యకర్తలకు కొట్లాడటం కొత్తకాదు. ఉద్యమకాలంలో అనేక పోరాటాలు చేసినం. జిట్టా బాలకృష్ణారెడ్డీ.. మనం మళ్లా పాత రోజులు గుర్తు చేసుకుందాం.. కొట్లాటకు సిద్ధమవుదామా? నల్లగొండలో తల్వార్లు తిప్పుదామా రవీందర్‌సింగ్?*

**- బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్**

- కృష్ణా ప్రాజెక్టుల పరిరక్షణకు మరో ప్రజా ఉద్యమం
- కాంగ్రెస్ వైఖరిని, వైఫల్యాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడతం
- కేఆర్‌ఎంబీకి అప్పగిస్తే రాష్ట్ర రైతాంగానికి తీవ్ర నష్టం
- డ్యాముకు సున్నం వేయాలన్నా పర్మిషన్ తీసుకోవాలె
- కేంద్రం ఎన్ని ఒత్తిళ్లు తెచ్చినా ప్రాజెక్టులను అప్పగించలే
- రాష్ట్రపతి పాలన పెడుతమన్నా.. ఎన్నడూ లొంగలేదు
- కాంగ్రెస్ సర్కారుకు తెలివిలేదు.. అవగాహన లేదు
- మన హక్కులు, ప్రాజెక్టులను పరాయిపాలు చేస్తున్నది
- తెలంగాణ కోసం కేసీఆర్ ఏనాడూ వెనక్కి పోడు
- రాష్ట్రానికి అన్యాయం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు
- బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ స్పష్టీకరణ

# కృష్ణా ప్రాజెక్టుల కోసం
# కేసీఆర్ జంగ్ సైరన్

*సీఎం రేవంత్‌కు ప్రాజెక్టులపై అవగాహన లేదు. వాటిని కేఆర్‌ఎంబీకి అప్పగిస్తే జరిగే నష్టం కూడా వారికి తెల్వదు. ప్రాజెక్టులపై కేంద్రానికి పెత్తనం ఇస్తే మనం అడుక్కు తినాల్సి వస్తుంది. అందుకే మేం ఏనాడూ ప్రాజెక్టుల అప్పగింతకు ఒప్పుకోలేదు. ఇప్పుడున్న పాలకులకు ప్రాజెక్టులు, నీళ్ల గురించి అవగాహన లేకపోవడంతో కేంద్రం గేమ్ స్టార్ట్ చేసింది. ప్రాజెక్టులు కేంద్ర అధీనంలోకి వెళితే తెలంగాణ నష్టపోతుంది. ప్రజలకు ఈ విషయాన్ని వివరించి చెప్పాలి. ప్రజా ప్రయోజనాలు వదిలి కాంగ్రెస్ నేతలు అవగాహన లేమితో ఏదేదో మాట్లాడుతున్నరు.*



తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో 'జై తెలంగాణ' అని నినదిస్తున్న కేసీఆర్



శస్త్రచికిత్స తర్వాత తొలిసారి తెలంగాణ భవన్‌కు వచ్చిన బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌ను వెంట ఉండి కార్యాలయంలోనికి తీసుకెళ్తున్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

## నల్లగొండలో 13న సభ

- కాంగ్రెస్ సర్కారు నేరాన్ని ప్రజలముందు పెట్టాలె
- బహిరంగసభకు అనుమతి ఎట్ల ఇవ్వరో చూద్దాం
- ఆరు నూరైనా నల్లగొండలో భారీ జనంతో సభ
- బీఆర్‌ఎస్ సమావేశంలో అధినేత కేసీఆర్
- సభ కోసం పార్టీ సమన్వయకర్తల నియామకం

హైదరాబాద్, ఫిబ్రవరి 6 (నమస్తే తెలంగాణ): కృష్ణా ప్రాజెక్టులను కేఆర్‌ఎంబీకి అప్పగించాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ ఈ నెల 13న నల్లగొండ జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్టు బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ప్రకటించారు. కృష్ణా జలాలపై తెలంగాణ హక్కులను కాపాడుకోవడం కోసం ఎంత వరకైనా పోరాడుతామని స్పష్టం చేశారు. నాడు ఉద్యమం నడిపించి తెలంగాణను సాధించి హక్కులను కాపాడుకున్న స్ఫూర్తితోనే నేడు మరో ప్రజా ఉద్యమాన్ని నిర్మించి రాష్ట్ర హక్కులకు భంగం వాటిల్లకుండా చూసుకునే బాధ్యత బీఆర్‌ఎస్ కార్యకర్తలు, ఉద్యమకారులదేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అనాలోచిత వైఖరి.. కృష్ణా బేసిన్‌లోని దక్షిణ తెలంగాణ రైతాంగ సాగునీటి హక్కులకు గొడ్డలి పెట్టులా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కారు కేఆర్‌ఎంబీకి నాగార్జునసాగర్, శ్రీశైలంసహా కృష్ణా నదిమీద › 2వ పేజీలో

## తెలంగాణ కోసం ఎందాకైనా!.. హక్కుల కోసం తెగించి కొట్లాడుడే!!
## పదేండ్లు ప్రాజెక్టులను కాపాడినం.. నెలరోజులకే సర్కారు ధారాదత్తం
## బీఆర్‌ఎస్‌కు పోరాటం కొత్తకాదు.. ఉడుత ఊపులకు బెదిరేది లేదు
## మమ్మల్ని ఆపటం రేవంత్‌రెడ్డిని మించిన హేమాహేమీలతోనే కాలేదు
## నన్ను, నా పార్టీని ఎవరూ టచ్ చేయలేరు: బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్

*కేంద్రం ఎంత ఒత్తిడి తెచ్చినా పదేండ్లలో ఏనాడూ తెలంగాణ ప్రాజెక్టులను అప్పగించలేదు. ఏకపక్షంగా నోటిఫై చేస్తామని కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ ఒక సందర్భంలో బెదిరించారు. కావాలంటే రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన పెట్టుకో, ప్రాజెక్టులను మాత్రం అప్పగించం అని తేల్చి చెప్పిన. నా ప్రాణం ఉన్నంతవరకు తెలంగాణకు అన్యాయం జరిగితే ఊరుకోను. రాష్ట్రాన్ని పదేండ్లు పదిలంగా కాపాడుకున్నం. ఇప్పుడు పరాయివాళ్ల పాలు చేస్తున్నరు. తెలంగాణ కోసం కేసీఆర్ ఏనాడూ వెనక్కి పోడు. ఉడుత ఊపులకు, బెదిరింపులకు భయపడం.*

**- బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్**

### రిజర్వాయర్ కట్టుకుంటం సహకరించండి
తెలంగాణను కోరిన కర్ణాటక

- తుంగభద్ర ఎగువన జలాశయం నిర్మాణానికి కర్ణాటక ఏర్పాట్లు
- బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణానికి తోడ్పాటునివ్వండి
- తెలంగాణ ప్రభుత్వానికి ఆ రాష్ట్ర కాంగ్రెస్ ఎమ్మెల్యేల వినతి
- కాళేశ్వరం ప్రాజెక్ట్ సందర్శన

› 2

హైదరాబాద్, ఫిబ్రవరి 6 (నమస్తే తెలంగాణ): తెలంగాణ ప్రజల కోసం, తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం భారత రాష్ట్ర సమితి ఎంతవరకైనా కొట్లాడుతుందని, ఈ విషయంలో ఎవ్వరితోనూ రాజీపడబోదని బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ప్రకటించారు. తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ అయిన ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి, దానిని దేశానికే రోల్‌మాడల్ తీర్చిదిద్దిన ఘనత బీఆర్‌ఎస్ పార్టీకి, బీఆర్‌ఎస్ పాలనకే దక్కుతుందని అన్నారు. మంగళవారం తెలంగాణభవన్‌లో కేసీఆర్ ఆధ్వర్యంలో కృష్ణా బేసిన్ పరిధిలోని మహబూబ్‌నగర్, రంగారెడ్డి, ఖమ్మం, నల్లగొండ, హైదరాబాద్ ఉమ్మడి జిల్లాలకు చెందిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేల, ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రముఖులతో సమావేశం జరిగింది. కృష్ణానదిపై ఉన్న › 2వ పేజీలో

## అజిత్ చేతికే గడియారం

- ఆయనదే అసలైన ఎన్సీపీ
- ఎన్సీపీ ఎమ్మెల్యేల్లో మెజార్టీ ఆ గ్రూపు వైపే..
- కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడి.. గుర్తు కేటాయింపు
- స్వాగతించిన అజిత్ పవార్
- సుప్రీంకు వెళ్తాం: సుప్రియ

› 7

• కర్ణాటక: రైతు సమస్యలపై రణం!



కర్ణాటక కాంగ్రెస్ సర్కారుపై రైతులు సమరశంఖం పూరించారు. రుణమాఫీ ఎగవేత, సాగుకు బడ్జెట్‌లో కోత పెట్టడాన్ని నిరసిస్తూ వేలాదిమంది రైతులు మంగళవారం 'చలో బెంగళూరు' కార్యక్రమం చేపట్టారు. సిద్ధరామయ్య ప్రభుత్వానికి వ్యతిరేకంగా దాదాపు ఐదు వేలమంది రైతులు ఈ ఆందోళనలో పాల్గొన్నారు.

• తెలంగాణ: కొనుగోలు కొర్రీలపై కన్నెర్ర!




పత్తి కొనుగోళ్లలో కొర్రీలు పెడుతున్న వ్యాపారుల తీరును నిరసిస్తూ.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల రైతులు మంగళవారం రాస్తారోకో చేపట్టారు. లక్ష్మీపురం జిన్నింగ్‌మిల్లు వద్ద రహదారిపై బైఠాయించారు. క్వింటాలుకు కిలో చొప్పున వ్యాపారులు 'తారం' తీస్తుండటంపై వారు ఆగ్రహం వ్యక్తంచేశారు.

## 21న ఎప్‌సెట్ నోటిఫికేషన్

- 26 నుంచి దరఖాస్తుల స్వీకరణ
- మే 9 నుంచి 12వరకు పరీక్షలు
- జేఎన్టీయూ షెడ్యూల్ విడుదల
- 100% ఇంటర్ సిలబస్‌తో పరీక్ష

హైదరాబాద్, ఫిబ్రవరి 6 (నమస్తే తెలంగాణ) : 2024 -25 విద్యాసంవత్సరానికి టీఎస్ ఎప్‌సెట్ (ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ) నోటిఫికేషన్ ఈ నెల 21న విడుదల కానున్నది. ప్రవేశాల దరఖాస్తుల ప్రక్రియ ఈ నెల 26 నుంచి ఆన్‌లైన్‌లో ప్రారంభంకానున్నది. మంగళవారం ఎప్‌సెట్ కమిటీ మొదటి సమావేశం హైదరాబాద్ మాసాబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో నిర్వహించారు. ఎప్‌సెట్ షెడ్యూల్‌ను కన్వీనర్ డీన్‌కుమార్, › 3వ పేజీలో






## మిషన్ భగీరథపై విజిలెన్స్ విచారణ

- పైప్‌లైన్ పనులపై విచారణకు సర్కారు ఆదేశం
- ఫిర్యాదులు వచ్చాయంటూ ఎంక్వైరీకి..
- భగీరథపై సచివాలయంలో సీఎం సమీక్ష

› 2

## మథురలో మరో జ్ఞానవాపి

- కృష్ణ జన్మభూమిలో ఆలయాన్ని కూల్చిన ఔరంగజేబు!
- అక్కడ మసీదు నిర్మాణం.. 1920 నాటి రికార్డుల్లో వెల్లడి
- ఆర్టీఐ కింద ప్రశ్నకు సమాధానమిచ్చిన ఏఎస్ఐ
- షాహీ ఈద్గా కేసులో ఇదొక సాక్ష్యం: లాయర్ సింగ్

› 12

## ఫ్రాడ్ కంపెనీకి మూసీ ప్రాజెక్టు?



- ఆసక్తి వ్యక్తీకరించిన సింగపూర్ సంస్థ 'మెయిన్‌హార్ట్'
- పాకిస్థాన్‌లో ప్రజలను, బ్యాంకులను ముంచిన కంపెనీ
- వేల కోట్ల కుంభకోణాలపై పాక్‌లో కేసులు, విచారణలు
- సీఎం సమక్షంలో సంస్థ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్
- మూసీపై నమూనాలు రూపొందించాలని కోరిన రేవంత్

హైదరాబాద్, ఫిబ్రవరి 6 (నమస్తే తెలంగాణ): పాకిస్థాన్‌లో కొన్ని వేల కోట్ల రూపాయల మోసాలకు, హవాలా కుంభకోణాలకు పాల్పడిన సింగపూర్‌కు చెందిన మెయిన్‌హార్ట్ సంస్థ హైదరాబాద్‌లో మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టును చేపట్టేందుకు ముందుకు వచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సమావేశమైన సంస్థ సీఈవో ఒమర్ షెహజాద్ తమ గ్రూప్ చేపట్టిన పనులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును చేపట్టేందుకు తమ ఆసక్తిని వ్యక్తపరిచారు. అంతర్జాతీయంగా నేర చరిత్ర కలిగిన ఓ సంస్థ హైదరాబాద్‌లో ఓ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును చేపట్టేందుకు ముందుకురావడం, ఆ సంస్థ ప్రతినిధులతో స్వయంగా ముఖ్యమంత్రి సమావేశం కావడంపై పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబునాయుడు, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సింగపూర్ కంపెనీలను పట్టుకొచ్చేవారు. రాష్ట్ర విభజన అనంతరం ఏపీలో అమరావతిని సింగపూర్‌లా అభివృద్ధి చేస్తానంటూ చంద్రబాబునాయుడు ఆ దేశపు కంపెనీని ఆహ్వానించి హడావుడి చేసిన సంగతి తెలిసిందే. కొన్ని కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేసిన అనంతరం › 11వ పేజీలో



## గ్రూప్-1 పోస్టులు మరో 60

- అదనపు ఉద్యోగాల భర్తీకి అనుమతిస్తూ సర్కారు ఉత్తర్వులు
- గతంలోనే 503 ఉద్యోగాలకు కేసీఆర్ ప్రభుత్వం నోటిఫికేషన్

› 3